క్లుప్తంగా

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు

- ట్రాన్స్‌కో ఏఈ అప్పన్న



ట్రాన్స్‌కో సిబ్బందికి సూచనలిస్తున్న ఏఈ అప్పన్న

రేగిడి: మండలంలోని వ్యవసాయ పంపుసెట్లకు వెళ్తున్న విద్యుత్ లైన్లతో రైతులు, ప్రజలు, వన్యప్రాణులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ అప్పన్న సూచించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉన్నతాధికారుల ఆదేశాలతో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ పంపుసెట్లకు వెళ్లే తీగలు వేలాడినా, స్తంభాలు ఒరిగిపోయినా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు సూర్యనారాయణ, మాధవరావు, లైన్‌మన్లు, జేఎల్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లోనే ఉపాధి

రేగిడి: ఉన్న ఊరిలోనే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోందని ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎస్.హరనాథ్ అన్నారు. కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు 272 రూపాయల వేతనం గిట్టుబాటు అవుతుందని చెప్పారు. మండల పరిధిలోని లచ్చారాయపురం గిరిజాలవాని చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాబ్‌కార్డు ఉన్నవారు మాత్రమే ఉపాధి పనులకు రావాలన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి..

రాజాం: కొలతల ప్రకారం పనులు చేస్తే వేతనదారులకు రోజుకు 270 రూపాయల వరకు వేతనం గిట్టుబాటు అవుతుందని ఎంపీడీఓ బాసూరి శంకరరావు తెలిపారు. మండలంలోని ఒమ్మి, రాజయ్యపేట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లు తనిఖీ చేయడంతో పాటు వేతనదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత



బాధితుడికి నగదు అందిస్తున్న గ్రామపెద్దలు

రాజాం: మండలంలోని కంచరాం గ్రామానికి చెందిన బత్తిన రాము అనే మహిళ ఈ నెల 8న మృతి చెందగా... ఆమె కుమారుడు రమేష్‌కు వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా రూ. పది వేల తక్షణ సాయాన్ని శుక్రవారం అందజేశారు. సర్పంచ్ గెడ్డాపు సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గెడ్డాపు అప్పలనాయుడు చేతులమీదుగా నగదు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ హైమ, వలంటీర్లు లక్ష్మీ, సాయి, గ్రామస్తులు భాస్కరరావు, రాంబాబు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

రాజాం సిటీ: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు సూచించారు. మండల పరిధి కంచరాం సమీపంలో పట్టణ పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని సూచించారు. కాలనీల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

రాజాం సిటీ: విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో మంచి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని విజయనగరం ఎంఆర్ పీజీ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ కరుణ అన్నారు. శుక్రవారం స్థానిక జీసీఎస్‌ఆర్ కళాశాలలో విద్యార్థులకు కామ్ స్పిరిట్ 2.0 పేరుతో క్విజ్, జామ్, పీపీటీ, పోస్టర్, ప్రాజెక్ట్‌లపై వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉత్తర భారతదేశంలో ఎక్కువగా కామర్స్ కోర్సులు అభ్యసిస్తారని.. ఈ కోర్స్‌లను ఇష్టపడి చదవడం ద్వారా ఉపాధి అవకాశాలను పొందవచ్చునని చెప్పారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తమరావు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

బొబ్బిలి: మృగశిర కార్తె పురస్కరించుకుని, మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. సమరసతా ఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచారక్ ధూపం వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, తరించారు.

అభివృద్ధే సీఎం జగన్ అజెండా..

- ఎమ్మెల్యే కంబాల జోగులు
- వీవీఆర్‌పేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



వంగర: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు

వంగర: రాష్ట్ర ప్రజల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏకైక అజెండా అని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు విప్లవాత్మక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మండల పరిధి వీవీఆర్‌పేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు జేసీఎస్ మండల కన్వీనర్ మరిశర్ల విజయలక్ష్మీ గంగారావు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, తదితరులు ఇంటింటికీ వెళ్లి పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. అలాగే నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో ఇంటికి ఎంత లబ్ధి చేకూరినదీ వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి మనబడి నాడు - నేడుతో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జగనన్న కాలనీల నిర్మాణంతో పేదల సొంతింటి కల నేరవేర్చిన మహానుభావుడని కొనియాడారు. అన్నివర్గాల అభ్యున్నతికి సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, జేసీఎస్ మండల కన్వీనర్ మరిశర్ల విజయలక్ష్మీ గంగారావు, సర్పంచ్ బత్తిన గురువులు, ఎంపీటీసీ సభ్యుడు బంగారపు కాంతారావు, యలకల వాసునాయుడు, ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం: ఎమ్మెల్యే శంబంగి



లబ్ధిదారు మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: పేదల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆయనతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సచివాలయం-1 పరిధిలో ఉన్న అగురు, గొల్ల, గూడేపు, ఎగువ హరిజన వీధుల్లో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యే ఆయా ప్రాంతాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, తాగునీటి వసతి కల్పించాలని కోరగా, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని ముఖ్యమంత్రి జగనన్న నెరవేరుస్తున్నారని, ఇప్పటివరకు దాదాపు 98 శాతం హామీలు నెరవేర్చి, రికార్డు నెలకొల్పారన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి ఇళ్లల్లో సంక్షేమ వెలుగులు నింపుతున్నారన్నారు. ప్రస్తుతం అమలైన పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకంలోనూ అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు, జెడ్పీటీసీ ఎ.సరస్వతి, పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షుడు ఎస్.వేణుగోపాలనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాజాం: రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులను ఆదుకుంటున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం రైతులకు విత్తనాలు ఇవ్వక ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. కాని ప్రస్తుత ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా రైతులకు నేరుగా గ్రామాల్లోనే విత్తనాలు అందిస్తోందని చెప్పారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు మాట్లాడుతూ, ఇటీవల గ్రామాల్లో మట్టి పరీక్షలు జరిగాయని, వాటి ఆధారంగా ఆర్‌బీకే వీఓఏలు రైతులకు ఏ పంటలు పండించాలో వెల్లడించారని తెలిపారు. వైఎస్సార్ యంత్రసేవా పథకం ద్వారా మండలంలోని రైతుమిత్ర సంఘాలకు 14 ట్రాక్టర్లు వచ్చాయన్నారు. అనంతరం రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను ఎమ్మెల్యే జోగులు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, రాజాం జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీరంగనాయుడు, వ్యవసాయశాఖ ఏఓ రేణుకాసాయి, గెడ్డాపు అప్పలనాయుడు, దూబ గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

సంతకవిటి: పాఠశాల విద్య బలోపేతానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని.. బడి తెరచిన రోజే విద్యార్థులకు కిట్లు అందించే లక్ష్యంగా కానుకలు ఆయా పాఠశాలలకు పంపిస్తున్నామని ఎంఈఓ బి.శాంతికుమారి అన్నారు. ఈ మేరకు మందరాడ పాఠశాల నుంచి విద్యాకానుక కిట్లను ఇతర పాఠశాలలకు శుక్రవారం తరలించారు.

వాహన తనిఖీలు

సంతకవిటి: మండలంలోని ఎం.ఆర్ అగ్రహారం కూడలి వద్ద ఎస్సై బి.లోకేశ్వరరావు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. రికార్డులు లేని, నిబంధనలు పాటించని వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు

రాజాం సిటీ: మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని టౌన్ సీఐ కె. రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ జంక్షన్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహన యజమానులే శిక్షార్హులని స్పష్టం చేశారు.

గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు

తెర్లాం: స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులకు శుక్రవారం ఆరోగ్య తనిఖీలు చేశారు. పీహెచ్‌సీ వైద్యులు రెడ్డి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులంతా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో గర్భిణులకు ఎంపీపీ చేతులమీదుగా భోజనాలు వడ్డించారు.

అందరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కంబాల జోగులు

వంగర: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు పేద ప్రజలకు ఒక వరమన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వేతనదారుడికి రోజుకు కనీస వేతనం రూ.270 వచ్చేలా పనులు కల్పించాలన్నారు.

ప్రజావేదికలో వెల్లడైన అవకతవకలు.....

సామాజిక ప్రజావేదికలో వివిధ గ్రామాల్లో జరిగిన పనుల్లో అవకతవకలు జరిగినట్లు తనిఖీ బృందాలు వెల్లడించాయి. మండలంలోని 2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో 29 పంచాయతీల్లో 364 పనులను 9.81,70,000 రూపాయలతో చేపట్టారు. ఏప్రిల్ 26 నుంచి ఈ నెల 7వ తేదీ వరకు గ్రామాల్లో 10 బృందాలు సామాజిక తనిఖీ చేపట్టాయి. కొన్ని గ్రామాల్లో మస్టర్లలో వేతనదారులు సంతకాలు లేకుండా బిల్లులు చెల్లింపులు జరిగినట్లు గుర్తించారు. ఎం.సీతారాంపురంలో కె.అనసూయమ్మ అనే మహిళ మృతి చెందిన అనంతరం రెండు వారాల వరకు వేతనం చెల్లించినట్లు గుర్తించారు. మగ్గూరు, మడ్డువలస, నీలయ్యవలసతో పాటు అనేక గ్రామాల్లో మొక్కలు పూర్తి స్థాయిలో లేనట్లు తనిఖీ బృందాలు వెల్లడించాయి. పలు గ్రామాల్లో 3,54,252 రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు సిబ్బంది సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా 12,956 రూపాయల రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఉపాధి సిబ్బందికి 14,200 రూపాయల అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు, ఏపీఓ సామంతుల సంగంనాయుడు, ఎస్‌ఆర్‌పీలు అచ్యుతరావు, మాధవరావు, తనిఖీ బృందాలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

అర్హులందరికీ జాబ్‌కార్డులు మంజూరు చేయాలి

తెర్లాం: ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఎస్సీ, ఎస్టీ కులాల్లోని అర్హులందరికీ జాబ్‌కార్డులు మంజూరు చేయాలని ఏపీఓ కోట సుశీల సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సాంకేతిక, క్షేత్ర సహాయకులతో శుక్రవారం సమావేశమైన ఆమె మండలంలో ఇంతవరకు ఎంతమంది ఎస్సీ, ఎస్టీలకు కొత్తగా జాబ్‌కార్డులు మంజూరు చేశారు.. గతంలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ జాబ్‌కార్డులు ఇచ్చి, పనులు కల్పించాలన్నారు. అలాగే వేతనదారుల సంఖ్యను పెంచాల తెలిపారు.

విత్తన కొరత లేకుండా చర్యలు

రామభద్రపురం: ఖరీఫ్ సాగుకు సంబంధించి, విత్తన కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఏఓ వెంటయ్యకు సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు రైతులకు అవసరమైన వరి, పచ్చిరొట్ట విత్తనాలతో పాటు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్న విషయం ఏవో వెంకటయ్య ఎంపీపీ, మండలి సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్నదాతను ఆదుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.సాగర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, రోగులకు నారాయణ సేవ

రేగిడి: మండల కేంద్రంలోని రేగిడి పీహెచ్‌సీలో గర్భిణులు, రోగులకు సత్యసాయి భజన మండలి సభ్యులు శుక్రవారం నారాయణ సేవ నిర్వహించారు. రోగులు త్వరగా కోలుకునేందుకు గాను పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో మామిడి శివప్రసాద్, డాక్టర్ సోహిణీభార్గవి, సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

రేగిడి: గ్రామాల్లో వ్యాధుల ప్రబలకుండా సర్పంచ్‌లు, సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా వన్నలి, ఉప్పరనాయుడువలస, చాటాయవలస, చిన్నశిర్లాం, తదితర గ్రామాల్లో శుక్రవారం కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్లకిరువైపులా బ్లీచింగ్ పిచికారీ చేశారు.

'ఫ్యామిలీ డాక్టర్' సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తెర్లాం: ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీక్షితారాణి కోరారు. స్థానిక ఒకటో నంబర్ గ్రామ సచివాలయంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించి, పలువురికి ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఇంటింటికీ వెళ్లి, మంచానపడిన రోగులకు వైద్యసేవలందించారు. కార్యక్రమంలో సచివాలయ ఏఎన్‌ఎం ప్రశాంతి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

తెర్లాం: ప్రతీ విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని తెర్లాం హైస్కూల్ హెచ్ఎం పాపారావు, లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఓ మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని, విద్యార్థులు మంచి, మంచి పుస్తకాలు చదివి అందులోని మంచిని గ్రహించి, ఆచరించాలని కోరారు.

చురుగ్గా ఫీవర్ సర్వే

మెంటాడ: మండలంలోని ఆండ్ర, లోతుగెడ్డ గ్రామాల్లో ఫీవర్ సర్వే చురుగ్గా కొనసాగుతోంది. వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, జ్వరం బారినపడిన వారిని గుర్తించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యురాలు లోకప్రియ సిబ్బందితో కలిసి వైద్య శిబిరం నిర్వహించి, గ్రామస్తులకు ఆరోగ్య తనిఖీలు చేసి, జ్వరం బారినపడకుండా ఉండేందుకు తగిన సలహాలు, సూచనలు చేశారు.

సక్రమంగా చెత్త సంపద కేంద్రాల నిర్వహణ

తెర్లాం: చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలు(ఎస్‌డబ్ల్యూపీసీ)ను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, ఈఓపీఆర్‌డీ రాంబాబు సూచించారు. మండల కేంద్రంలోని ఎస్‌డబ్ల్యూపీసీలో తడిచెత్త, పొడిచెత్త వేరుచేయడాన్ని శుక్రవారం పరిశీలించిన వారు చెత్త సేకరణ, ఎరువుల తయారీపై గ్రీన్‌అంబాసిడర్లకు పలు సూచనలు చేశారు. కేంద్రంలో తయారయ్యే వర్మీకంపోస్ట్‌ను సబ్సిడీపై రైతులకు అందజేసి, పంచాయతీకి అదనపు ఆదాయం సమకూర్చాలని తెలిపారు.

పాతనేరస్తులకు కౌన్సెలింగ్

బొబ్బిలి: స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో శుక్రవారం పరివర్తన పేరిట ఓ కార్యక్రమం చేపట్టి, పాతనేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చెడు వ్యసనాలు, దొంగతనాలకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో మెలగి, మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్ఈబీ సీఐ ఆర్.జైభీమ్ సూచించారు. మత్తుపదార్థాలు తయారు చేసినా, తరలించినా కేసులు నమోదు చేస్తామన్నారు.

ధర్నా

బాడంగి: గ్రీన్‌అంబాసిడర్లకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నేత సురేష్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఆయన గ్రీన్‌అంబాసిడర్లతో కలిసి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. గత 15 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారి రోజువారీ జీవనం కష్టమవుతోందని, వారికి చెల్లించాల్సిన వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. అలాగే వారికి కనీస వేతనం రూ.10 వేలు చేయాలని, పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.

విస్తరణ పనులు వేగవంతం చేయాలి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుధాకర్

రాజాం సిటీ: రాజాం మెయిన్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని మున్సిపాల్టీ, మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మున్సిపల్, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులంతా సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే స్పందనలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం నాడు - నేడు పనులు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణంరాజు, కమిషనర్ డీటీవీ కృష్ణారావు, మేనేజర్ ఎంవీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువుతో భూసారం

రేగిడి: పచ్చిరొట్ట ఎరువుల ద్వారా నేల సారవంతంగా ఉంటుందని మండల వ్యవసాయశాఖ అధికారి జి.మురళీకృష్ణ సూచించారు. మండల పరిధిలోని చాటాయివలస పీఎండీఎస్ క్రాప్ కటింగ్ కార్యక్రమంపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చిరొట్ట ఎరువులతో పాటు పప్పు గింజలకు సంబంధించి 18 రకాల విత్తనాలు దమ్ములకు ముందు పొలాల్లో వేయడం వల్ల నేలకు మంచి సత్తువ వస్తుందని చెప్పారు. కిలో పచ్చిరొట్ట ఎరువు వంద కిలోల పశువుల ఎరువుతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కెంబూరు శ్రీనివాసరావు, సర్పంచ్ కరణం గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని విత్తనాలు కొనవద్దు..

మార్కెట్‌లో గుర్తింపు లేని వరి విత్తనాలు ఉన్నాయని, వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని మండల వ్యవసాయ శాఖాధికారి జి. మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పోరాం, ఉణుకూరు, కాగితాపల్లి, తదితర గ్రామాల్లో వ్యవసాయ అవగాహన సదస్సులు నిర్వహించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాల కోసం రైతుభరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

మీరు చేయని అభివృద్ధి, మేము చేసి చూపిస్తున్నాం..

- టీడీపీ నేత బేబీ నాయన వ్యాఖ్యలపై వైఎస్సార్ సీపీ నేతల మండిపాటు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

బొబ్బిలి: టీడీపీ నేత బేబీ నాయన వ్యాఖ్యలపై బొబ్బిలి వైఎస్సార్ సీపీ నేతలు మండిపడ్డారు. గురువారం స్థానిక పట్టణంలో జరిగిన టీడీపీ సమావేశంలో నియోజకవర్గంలో ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బేబీ నాయన పలు ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చి, నాలుగేళ్లు అయితే చివరి సంవత్సరంలో అభివృద్ధి పనులు చేయడమేంటని, ఇప్పుడు గుర్తొచ్చిందా అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, వైఎస్సార్ సీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఉనికి చాటుకునేందుకు సభలు, సమావేశాల్లో నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సరికాదన్నారు. మీరు గతంలో చేయని అభివృద్ధి, మేము ఇప్పుడు చేసి చూపిస్తున్నామని అన్నారు. నాలుగేళ్లుగా తమ పార్టీ, ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి మీకన్నా నియోజకవర్గ ప్రజలకే బాగా తెలుసని మున్సిపల్ చైర్మన్ కృష్ణారావు అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో మీ అన్న నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అలజంగిలో రహదారి నిర్మాణంతో పాటు, ఇందిరమ్మ, నాయుడు కాలనీల్లో దాదాపు రూ.4.50 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టింది వాస్తవం కాదా అని అన్నారు. మీ కోట చుట్టూ ఉన్న షాపుల్లో అద్దెకు ఉన్న వారు మీ పార్టీ జెండా కట్టకపోతే వారిని తరిమేసే విషయం అందరికీ తెలుసన్నారు. చంద్రబాబు హయాంలోనే పంచాయతీ నిధుల మళ్లింపు ప్రారంభమైందని వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ తమ్మిరెడ్డి దామోదరరావు ఆరోపించారు. అప్పుడు రీ-పేమెంట్, అభివృద్ధి ఉండేది కాదని, ఇప్పుడు నిధుల రీ-పేమెంట్, అభివృద్ధి రెండూ ఉన్నాయన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు మాట్లాడుతూ శంబంగి వెంకటచిన అప్పలనాయుడు ఎమ్మెల్యేగా అయిన తర్వాత జ్యూట్ ఫ్యాక్టరీ వేతనాల చెల్లింపుల సెటిల్‌మెంట్, సుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు చెల్లింపు వంటివి జరిగాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ దయతో రాజకీయాల్లోకి వచ్చిన మీరు మున్సిపల్ చైర్మన్ అయిన తర్వాత కనీసం ఆ సీటులో కూర్చొని, ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై ఏనాడైనా దృష్టిసారించారా అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును ఒప్పుకుని, ఓ నీతివంతమైన రాజకీయ నాయకునిగా గుర్తింపు పొందాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బి.శ్రీనివాసరావు, పట్టణ జేసీఎస్ ఇన్‌చార్జ్ ఆర్.ఈశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ పశుబీమా' పాడిరైతుకు వరం

రామభద్రపురం: పశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పశు సంవర్థక శాఖ జేడీ ఎ.విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని రామభద్రపురం, ఆరికతోట, పాతరేగ పశువైద్యశాలలు, ఆర్‌బీకేలను శుక్రవారం సందర్శించిన ఆయన కాసేపు అక్కడి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు బీమా పథకం పాడిరైతుకు వరం లాంటిదన్నారు. విపత్తుల సమయంలోనో, అనారోగ్యం కారణంగానో పశువులను నష్టపోతే ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఆర్థికసాయం చేసి, ఆదుకుంటోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పాడిరైతులకు రూ.30 వేల విలువైన పశువుకు రూ.1920 బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉండగా, రూ.397 చెల్లిస్తే సరిపోతుందని, మిగిలిన 80 శాతం ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. బిలో ప్రావర్టీ లైన్ కన్నా ఎక్కువ ఉన్న రైతులు 50 శాతం బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ఎద్దులు, దున్నలు, గొర్రెలు, మేకలు, పందులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. వీటికి ఒక్కోదానికి ఒక ఏడాదికి రూ.30, రెండేళ్లకు రూ.54, మూడేళ్లకు రూ.75 చొప్పున బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. గొర్రెలు, మేకలు చనిపోతే రూ.6 వేల బీమా వస్తుందన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

మెంటాడ: మండలంలోని చింతాడవలస గ్రామ ఉపాధి పనుల ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన వారు తమ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గేదెల రామునాయుడు బోగస్ మస్తర్లు వేసి, డబ్బులు డ్రా చేస్తున్నారని, అలాగే నిబంధనలకు వ్యతిరేకంగా జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారని, తనకు నచ్చిన వారికి మస్తర్లు వేసి, డబ్బులు విత్‌డ్రా చేసి, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయన పనితీరుపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్.సూర్యనారాయణ, మాజీ వీఆర్‌ఓ ఉన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
కొత్త రోడ్డు (టౌన్) బ్రాంచ్, పూర్ణా ట్రేడ్ సెంటర్, పూర్ణామార్కెట్, విశాఖపట్నం-530001, ఫోన్: 0891-2551545, మొబైల్: 95425 55487
ఇ-మెయిల్: KothaRoad.Visakhapatnam@bankofindia.co.in
సెక్యూరిటైజేషన్ చట్టం నెం.54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఇ-వేలం తేది & సమయం: 11-07-2023, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
స్థిరాస్తుల వివరములు
రిజర్వు ధర: రూ. 28,96,000/-
రిజర్వు ధర: రూ. 22,42,000/-
https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp
తేది: 09-06-2023, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా